ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శుక్రవారం 24 జనవరి 2025



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

» ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

శంకర్‌పల్లి, జనవరి23(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజా ప్రతినిధులు ఎప్పుడూ ముందుండాలని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. బీసీ భవన్‌కు శంకర్‌పల్లి పట్టణంలో స్థలం కేటాయిస్తే నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి సైతం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బుల్కాపూర్, శంకర్‌పల్లిలో హిందూ శ్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడతానన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో రూ.92 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములైన పాలకవర్గ సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్వేతాపాండురంగారెడ్డి, లక్ష్మరామ్‌రెడ్డి, రాధ, వాణి, లావణ్య, గోపాల్, రాములు, అశోక్, సంతోష్, కోఆప్టెడ్ సభ్యులు షైమూద్, రజిని, షబానా బేగం ఉన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణతోనే సమన్యాయం

» ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాబు

మహేశ్వరం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు సాగే అంతిమ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు వేల గొంతులు, లక్ష డప్పులతో చీమల దండులా కదం తొక్కాలని, ఎస్సీ వర్గీకరణతోనే సమన్యాయం జరుగుతుందని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు బక్కని రవి, మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అమీర్‌పేట, గొల్లూరు, నాగిరెడ్డిపల్లె, నాగారం, నందుపల్లి గ్రామాల్లో మాదిగ కళాబృందం రథయాత్ర, పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగితేనే 59 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈనెల 28న మహేశ్వరంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు. నాయకులు రామ్‌చందర్, వత్తుల రఘుపతి, చంద్రయ్య, నందం, బక్కని రవి, గణేష్, నర్సింహ్మా, మద్దిలేటి మాదిగ, ప్రశాంత్, ఆగమయ్య, జంగయ్య, స్వామి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు మన్‌సాన్‌పల్లిలో మెగా జాబ్‌మేళా


మహేశ్వరం, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని మన్‌సాన్ పల్లి చౌరస్తాలో శుక్రవారం మెగా జాబ్ మేళా ఉంటుందని పీఏసీఎస్ మండల వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో 20 మల్టీ ఇంటర్నేషనల్ కంపనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారికి అవకాశాలు ఉన్నాయని, జాబ్‌మేళాలో ఎంపికైన వారికి ప్రాధాన్యతను బట్టి నెలకు రూ.18 వేల నుంచి రూ.60 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు.



ఆచారికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న అల్లాజీగౌడ్, రవిగౌడ్, నాయకులు

సర్దార్ పాపన్న ఆశయ సాధనకు కృషి

ఆమనగల్లు, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి): బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 31న నిర్వహించే పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠ బ్రోచర్‌ను గురువారం గౌడ సంఘం తాలుకా అధ్యక్షుడు చుక్కా అల్లాజీ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగ రవీందర్ గౌడ్‌లతో కలిసి ఆచారి ఆవిష్కరించారు.



గతంలో రైతుబంధు వచ్చిన సురంగల్‌లోని క్రికెట్ స్టేడియం

జిల్లాల వారీగా వివరాలు	(సాగు చేయని భూములు ఎకరాల్లో..)	
రంగారెడ్డి	మేడ్చల్	వికారాబాద్
54,200	14,300	7,500

గడిచిన కొన్నేళ్లుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సాగు చేయకపోయినా రైతు బంధు కింద రూ.వందల కోట్లు ఫలహారంగా పంచిపెట్టారు. భూసేకరణ చేసి రోడ్లు వేసిన భూములతో పాటు కాలనీలు, వెంచర్లు, కోళ్లఫారాలు, క్రికెట్ గ్రౌండ్లు, ఫంక్షన్ హాళ్లు ఉన్న భూములకు సైతం రైతు బంధు కింద రూ.కోట్లు చెల్లించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అనర్హులందరినీ జాబితా నుంచి ఏరిపారేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అర్హత లేని దాదాపు 76వేల ఎకరాలను ఇప్పటి వరకు అధికారులు గుర్తించారు. గురువారం నాటికి రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 54,200 ఎకరాలు, మేడ్చల్ జిల్లాలో 14,300 ఎకరాలు, వికారాబాద్‌లో 7,500 ఎకరాల వరకు వ్యవసాయ యోగ్యత లేని భూములుగా గుర్తించారు.



76వేల ఎకరాలకు కట్!

రైతు భరోసా లెక్కలు తేలుస్తున్న అధికారులు

- ఉమ్మడి జిల్లాలో తుది దశకు కసరత్తు
- శివారులో భారీగా అనర్హుల ఏరివేత
- వెంచర్లు, రోడ్లు, స్టేడియాలకూ గతంలో రైతుబంధు
- సర్వే అనంతరం వాటిని తొలగిస్తున్న ప్రభుత్వం



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం సాగు భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని ప్రకటించడంతో అధికారులు ఇపుడు లెక్కలు తేల్చేపనిలో పడ్డారు. అధికారుల పరిశీలనలో కళ్లు చెదిరే నిజాలు బయటపడుతున్నాయి. వెంచర్లు వేసి కాలనీలు ఏర్పాటైన ప్రాంతాలకు కూడా రైతుబంధు ఇస్తున్నట్లు తేలింది. అప్పట్లో భూములు కొనుగోలు చేసి వెంచర్లు వేసిన వారు మ్యూటేషన్ చేయించుకోకపోవడంతో పాత రైతుల పేర్లే రికార్డుల్లో కొనసాగుతున్నాయి. ఇందులో కాలనీలు వచ్చి పెద్ద పెద్ద భవన నిర్మాణాలు వచ్చినప్పటికీ ధరణి వచ్చిన తరువాత మ్యుటేషన్ లేని భూములకు కొత్తపాస్‌బుక్‌లు జారీ అయ్యాయి. వ్యవసాయేతర భూములు అంటే పరిశ్రమలు ఉన్న ప్రాంతాలకు

మిగతా 7వ పేజీలో...





ఘట్‌కేసర్‌లో దట్టంగా అలుముకున్న పొగమంచు

తగ్గని చలి!

ఉమ్మడి జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు

- రెడ్డిపల్లి, మర్పల్లిలో 10.8 డిగ్రీలు నమోదు
- ఉదయం వేళ వీస్తున్న చల్లని గాలులు
- పొగమంచుతో వాహనదారుల ఇబ్బందులు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న డాక్టర్లు

రంగారెడ్డి అర్బన్/ఘట్‌కేసర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగ తర్వాత తగ్గాల్సిన చలి తీవ్రత తగ్గలేదు. నాలుగు రోజులుగా ఉమ్మడి జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా రెడ్డిపల్లి, వికారాబాద్ జిల్లా మర్పల్లిలో గురువారం 10.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మేడ్చల్-మల్కాజిరిగి జిల్లా ఉప్పల్ పరిధిలోని మౌలాలిలో 12.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పడిపోయిన ఉష్ణోగ్రతలకు తోడు ఉదయం వేళ చల్లని గాలులు వీస్తున్నాయి. ప్రధానంగా తెల్లవారుజామున పొగమంచు కప్పేస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 గంటలు దాటినా ఆ ప్రభావం అలాగే ఉంటోంది. దీంతో రోడ్లపైకి వచ్చే వాహనదారులు లైట్లు వేసుకుని వాహనాలను నడిపించాల్సి పరిస్థితులు తలెత్తుతున్నాయి.

మోస్తరుగా కాస్తున్న ఎండ

మధ్యాహ్నం సమయంలో సాధారణంగా, రాత్రి సమయాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. చలి తీవ్రత అధికంగా ఉండటంతో ఉదయాన్నే ఉద్యోగాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళలో ఒక మోస్తరుగా ఎండ కాస్తోంది. పగలు, రాత్రుళ్లు సైతం చలి ప్రభావం కొనసాగుతుంది. చలి తీవ్రతతో చర్మం పొడిబారి

మిగతా 7వ పేజీలో...

ఘట్‌కేసర్‌ను కమ్మేసిన పొగమంచు

ఘట్‌కేసర్‌ను గురువారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వేకువజామున ఆరుగంటల నుంచి ఎనిమిది గంటల వరకు పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రత పెరుగుతున్నా పొంగమంచు ప్రభావం తగ్గలేదు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో

విద్యార్థుల ప్రతిభ

ఆమనగల్లు, జనవరి 23 (ఆంధ్ర జ్యోతి): అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఆమనగల్లు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిర్లా ఆడిటోరియంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్-2025 అంతర్జాతీయ కరాటే పోటీల్లో వివిధ దేశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఆమనగల్లు సోను కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు అభినీత్, యాసీన్‌లు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు. ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ సోను తెలిపారు. విద్యార్థులకు షీల్డ్‌లు, పతకాలు అందించినట్లు చెప్పారు. విద్యార్థులను పలువురు అభినందించారు.



పతకాలు అందుకున్న అభినీత్, యాసిన్



ఆదిభట్లలో రోడ్డు పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

లబ్ధిదారుల ఎంపికలో అపోహలొద్దు

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల 23(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో అపోహలకు తావులేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో ఆదిభట్ల- మంగల్‌పల్లి మధ్య రూ.25 కోట్లతో నిర్మించనున్న నాలుగు లేన్ల రహదారికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఇక్కడే జరిగిన ప్రజాపాలన వార్డు సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి కనెక్టివిటీ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. హైదరాబాద్ చుట్టు పక్కల ఐటీ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే రూ.45 వేల కోట్ల వ్యయంతో అమేజాన్ డాటా సెంటర్ వంటి కంపెనీలు వస్తున్నాయన్నారు.

ప్రజల వద్దకే పాలన

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల వద్దకే పాలన అందిస్తుందని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు అర్హులందరికి అందుతాయన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ.270 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్‌పేట్‌లో ఆర్అండ్‌బీ అతిథి గృహాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 25 టోల్ రోడ్లకుగాను రూ.5 వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించామనారు. హైదరాబాద్ నుంచి అమరావతి వరకు వేయనున్న గ్రీన్ ఫీల్డ్ రోడును ఇబ్రహీంపట్నం మీదుగా వెళ్లేగా రెడ్డి చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్‌నాయక్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్లు మర్రి నిరంజన్‌రెడ్డి, స్రవంతి, తహసీల్దార్ సునీతారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, ఇబ్రహీంపట్నం, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్లు గురునాథ్‌రెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



సతీశ్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు

ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా సతీశ్‌రెడ్డి

రంగారెడ్డి అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేసిన డాక్టర్ నరేష్ పదోన్నతిపై వెళ్లారు. ఆయన స్థానంలో సతీశ్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై వెళ్లిన నరేష్‌కు వీడ్కోలు పలికారు. కొత్తగా వచ్చిన సతీష్‌రెడ్డిని ఆరోగ్యశ్రీ ఉద్యోగులు ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ప్రమోద్, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాట్లపల్లి మహేందర్, టీమ్ లీడర్లు రమేష్, ఉపేందర్, నజీర్, రమణ, ప్రసాద్, హరికిరణ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

» చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, త్వరలో బీజేపీ ప్రజా చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన ఐదు మండలాల బూత్‌స్థాయి అధ్యక్షులు, మండల అధ్యక్షుల సన్మాన కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పరిధిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తుందని చెప్పారు. దేశంలో అంబేద్కర్ సిద్ధాంతాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందని, కాంగ్రెస్ నాయకులు బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారని, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి పనులు ప్రారంభమవుతాయన్నారు. అంతకు ముందు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గంలో 40 వేల సభ్యత్వాలు పూర్తి చేయడం అభినందనీయమన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రకాశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవుని శర్వలింగం, ఆయా మండలాల నూతన అధ్యక్షులు అనంతరెడ్డి, మాణయ్య, చంద్రకాంత్, లీలావతి, శ్రీకాంత్, దయాకర్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, నాయకులు రాందేవ్ రెడ్డి, బీర్ల నర్సింహ, వైభవ్‌రెడ్డి, శ్రీనివాస్, గణేశ్, మాణిక్యరెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వాసుదేవ్‌కన్నా ఉన్నారు.



చేవెళ్లలో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మాదిగల ఐక్యతను చాటాలి

» ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు నర్సింహ మాదిగ



ఎన్నిక పత్రం అందుకుంటున్న నూతన అధ్యక్షుడు శ్రీశైలం

ఆమనగల్లు, జనవరి 23(ఆంధ్ర జ్యోతి): వేల గొంతులు, లక్ష డప్పులు మహాప్రదర్శన విజయవంతం ద్వారా రాష్ట్రంలో మాదిగల ఐక్యతను చాటాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టుగల్ల ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు నర్సింహ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణమాదిగ పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న వేల గొంతులు, లక్ష డప్పులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి మల్లేపోగు మల్లేశ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ బలోపేతం, నిరసన కార్యక్రమం విజయవంతం గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ వ్యతిరేక శక్తుల గుండెలు అదిరేలా వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిని కావలి శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొప్పు జంగయ్య, రమేశ్, కార్యదర్శిగా కంబాలపల్లి పర్వతాలు, సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా జంతుక విజయ్ కుమార్, కోశాధికారిగా కొప్పువిజయ్, కార్యవర్గ సభ్యులుగా కేశయ్య, పుల్లయ్య, లను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు మైసయ్య, కొప్పు యాదయ్య, కావలి రమేశ్, జంతుక పర్వతాలు, వగ్గు శ్రీశైలం, జంతుక శివ, సుదర్శన్, క్రీస్తు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటులో విఫలం

» తాండూరు మున్సిపాలిటీలో చిమ్మ చీకట్లు

» పట్టించుకోని అధికారులు



డాగ్ బంగ్లా మార్గంలో లైట్లు వెలుగని దుస్థితి

తాండూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రోడ్లు చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ప్రజలు చీకట్లో పడరాని ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం వీధీ దీపాల ఏర్పాట్లలో పూర్తిగా విఫలమైంది. పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా (బస్టాండ్ ముందు)లో ఉన్న హైమాస్ట్ లైట్లు వెలుగక 15 రోజులైయింది. డాగ్ బంగ్లా రోడ్డు మార్గంలో ఆరు స్తంభాలపై లైట్లు పూర్తిగా వెలుగక పోగా మిగితా స్తంభాలకు ఒక సైడు వెలిగితే మరో సైడు వెలుగని పరిస్థితి. కోర్టు నుంచి జిల్లా ఆస్పత్రి గేటు వరకు లైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు మార్గం డీఎస్పీ ఆఫీస్ సర్కిల్‌లో హైమాస్ట్ లైట్లు వెలుగక 20 రోజులు దాటిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా అంబేద్కర్ చౌరాస్తా, డీఎస్పీ ఆఫీస్ సర్కిల్, డాగ్ మార్గంలో 24 గంటల పాటు జనం, వాహదనారులు రాకపోకలు సాగిస్తుంటారు. లైట్లు మరమ్మతులు చేయడంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పూర్తిగా విఫలమైంది. దీనిపై కమిషనర్ పర్యవేక్షణ కొరవడింది. తాండూరు బల్దియాపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షించాలని తాండూరు ప్రజలు కోరుతున్నారు.

బైక్‌లు చోరీకి గురైనా పట్టించుకోరా?

» 'చందన బ్రదర్స్' కార్మికుల ఆందోళన

షాద్‌నగర్ రూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న కార్మికుల మోటార్ సైకిళ్లు చోరీకి గురైనా యాజమాన్యం పట్టించుకోవడం లేదని గురువారం కార్మికులు ఆందోళన చేపట్టారు. శ్రీనివాస్, గణేష్ అనే కార్మికుల రెండు మోటార్ సైకిళ్లు ఈనెల 11న షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ వద్ద పార్క్ చేయగా చోరీకి గురయ్యాయి. ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని బాధితులు తెలిపారు. ఈమేరకు న్యాయం చేయాలని తోటి కార్మికులతో కలిసి బాధితులు ఆందోళనకు దిగారు. రోజులు గడుస్తున్నా తమకు న్యాయం చేయడం లేదని అన్నారు. వారికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. యాజమాన్యం న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా, చోరీకి గురైన రెండు బైకుల్లో ఒకటి రోడ్డుపక్కన దొరికినా ధ్వంసమైంది ఉందని బాధితులు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

ఆమనగల్లు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో కనుగొని గురువారం బాధితుడికి అప్పగించారు. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. తలకొండపల్లి మండలం పడకల్‌కు చెందిన కుమార్ ఆమనగల్లు పట్టణంలో ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దాంతో కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆమనగల్లు పోలీసుల సహకారంతో సీఈఐఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేయగా పోలీసులు సాంకేతికతతో ఫోన్‌ను స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ సెల్‌ఫోన్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా సీఈఐఆర్ వెబ్ సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు.

వాహనదారులు నియంత్రణ పాటించాలి

» చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం



బోల్లార్డ్స్ ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ పోలీస్‌లు

చేవెళ్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రోడ్డుపై బోల్లార్డ్స్‌ను చూసి డ్రైవ్ చేయాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. గురువారం చేవెళ్ల మండలంలో ప్రధాన రోడ్ల వెంబడి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ బోల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై, మూలమలుపుల వద్ద బోల్లార్డ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్టేజీల వద్ద వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్‌లు,పాల్గొన్నారు.,

ప్రజాగ్రహాన్ని గ్రహించే పథకాల అమలు



సమావేశంలో మాట్లాడుతున్న నేనావత్ పత్యానాయక్

ఆమనగల్లు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హామీల అమలులో విఫలమై ప్రజాగ్రహాన్ని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాల పేరుతో గ్రామ సభలు నిర్వహించి ప్రజల దృష్టిని మళ్లించేందుకు యత్నిస్తుందని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ చేపడుతున్న ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం బీఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, స్థానిక సంస్థలఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాల గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా పత్యానాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనపై ప్రజల భ్రమలు తొలిగాయన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. రుణ మాఫీ, రైతు బంధు, ఆరు గ్యారెంటీల అమలు గూర్చి గ్రామ సభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు రాసి ఇచ్చిన పేర్లు మాత్రమే లబ్ధిదారుల జాబితాలో ఉన్నాయని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎంగిలి రఘు, వస్పుల సాయిలు, డేరంగుల వెంకటేశ్, పూసల భాస్కర్, జంతుక యాదయ్య, శివకుమార్, సైదులు గౌడ్, లండం యాదయ్య, నాగిళ్ల జగన్, గణేశ్, యాదయ్య, శ్రీరాములు, మహేశ్, శివ, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ

సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్/దుద్యాల, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మల్టీ జోన్ ఐజీ సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. గురువారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల, హకీంపేట్, కుదురుమళ్ల, చిలుముల్‌మైలారం, సత్తర్‌కుంట తండా, ఆలేడ్ గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. హకీంపేట్ గ్రామ సభలో ఐజీ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు దుద్యాల మండల కేంద్రంలో నూతన పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న మేడ్చల్ బీజేపీ నాయకులు

అభివృద్ధికి సహకరిస్తా : ఎంపీ ఈటల

మేడ్చల్ టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ మండలంలలోని గ్రామాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం పూడూరు గ్రామ శివార్లలోని ఎంపీ ఈటల నివాసంలో మేడ్చల్ బీజేపీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపీ ఈటల మాట్లాడుతూ...మండలంలోని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మేడ్చల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్ పాస్ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి అయ్యేలా చూస్తామని, అండర్ పాస్ వద్ద నుంచి రాయిలాపూర్ వరకు రోడ్డు నిర్మించటానికి, రాయిలాపూర్ నుంచి గౌడవెల్లి గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం కోసం అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణం బీజేపీ అధ్యక్షురాలు జెశైలజ హరినాథ్, మాజీ అధ్యక్షుడు కె.ఆంజనేయులు, గిర్మాపూర్ కౌన్సిలర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అనురాగ్ యూనివర్సిటీ డీన్లు, అధ్యాపకులు

తేజస్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించే తేజస్ 2కె25-ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనురాగ్ డీన్ విజయ్‌కుమార్ కోరారు. 27న జరిగే ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. తేజస్ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతికత పెంపొందుతాయని తెలిపారు. అనురాగ్ యూనిరవర్సిటీలోని వివిధ విభాగాల్లో చేసిన 200 ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంజినీరింగ్, ఇంటర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కన్వీనర్ మధన్‌మోహన్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ నాయకుడు దరువు అంజన్న

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మద్దతునిద్దాం

- బీసీ నాయకుడు దరువు అంజన్న

కొడంగల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బీసీలుగా మద్దతునిద్దామని బీసీ నాయకుడు దరువు అంజన్న అన్నారు. గురువారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో జరిగిన సంఘీభావ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరగాలని చెప్పినా, సుప్రీం కోర్టు సైతం వర్గీకరణ చేపట్టాలని తీర్పునిచ్చిందన్నారు. అయినా అమలుకు నోచుకోకపోవడంతో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహా ప్రదర్శనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మోహన్‌బైరాగి, బీసీ సేనా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, ఉద్యమాకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, కన్నోజు గోవర్ధనచారి, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, శ్రీనివాస్, లక్ష్మప్ప, బీసీ నాయకులు మల్లేశ్‌యాదవ్, చిన్నయ్య, లాలప్ప పాల్గొన్నారు.


కౌన్సిలర్ విజయ్ కృష్ణతో కలిసి పనులు ప్రారంభిస్తున్న రాంపాల్ నాయక్

ప్రజలకు మెరుగైన వసతుల కల్పన

ఆమనగల్లు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఐదేళ్లలో ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించామని మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్యలు అన్నారు. 7వ వార్డు వెంకటేశ్వర కాలనీలో రూ.8.50 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణం, 14వ వార్డులో రూ.7లక్షల చేపట్టే మురుగు కాల్వ, రూ.3లక్షలతో చేపట్టే తాగునీటి పైపులైన్ నిర్మాణం పనులకు గురువారం కౌన్సిలర్లు విజయ్‌కృష్ణ, చెన్నకేశవులు, ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలతో కలిసి రాంపాల్‌నాయక్ భూమిపూజ చేశారు. మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్, కౌన్సిలర్లు విక్రమ్‌రెడ్డి, లక్ష్మణ్, కృష్ణయాదవ్, నాయకులు శ్రీశైలం యాదవ్, గోరటి నర్సింహ, మేడిశెట్టి శ్రీధర్, రాములు, యాదయ్య, వెంకటయ్య, మహేశ్, లింగప్ప, హుస్సేన్, మాధవాచారి, సాయిలు, శేఖర్, ఎర్రవోలు శ్రీను, రాంరెడ్డి పాల్గొన్నారు.

76వేల ఎకరాలకు కట్!

(ఐదో పేజీ తరువాయి)

సైతం రైతు బంధు ఇచ్చారు. బీడు భూములు మాట అటుంచితే కొన్నేళ్ల నుంచి నిర్మాణాలు ఉన్న భూములకు రైతుబంధు ఇస్తున్న విషయాలు విచారణలో ఇపుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో నగర శివారు ప్రాంతాల్లోనే అధికంగా ఉన్నాయి.

రేపటికి తుది నివేదిక సిద్ధం

ఇలాంటి వాటిని గతంలో 'ఆంధ్రజ్యోతి' వెలికి తీసి ప్రత్యేక కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఔటర్ రింగురోడ్డు, జాతీయ రహదారులకు కొన్నేళ్ల కిందట సేకరించిన భూములకు సైతం రైతుబంధు ఇస్తున్న విషయం వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం వీటన్నింటిపైనా విచారణకు ఆదేశించింది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు పేరు మార్చి రైతు భరోసా పేరుతో రైతులకు పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26వ తేదీన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించనుంది. ఇందు కోసం క్షేత్రస్థాయిలో అనర్హులను ఏరివేసే పక్రియ ఈనెల 25లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి అనర్హులను గుర్తిస్తున్నారు. అనర్హులను జాబితా నుంచి తొలగించి శనివారం సాయంత్రానికి తుది జాబితా ప్రకటించనున్నారు.

నివ్వెరపోయే నిజాలు

క్షేత్రస్థాయి పరిశీలనలో విస్తుపోయే విషయాలు బయటకు వస్తుండడంతో అధికారులు సైతం నివ్వెరపోతున్నారు. గడిచిన పదేళ్లలో ఈ వ్యవసాయేతర భూములకు ఇచ్చిన రైతు బంధు సుమారు రూ.450 కోట్ల వరకు ఉంటుంది. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 6.90 లక్షల ఎకరాల భూములకు రైతు బంధు ఇచ్చే వారు. ఇందులో 54,200 ఎకరాలకు అర్హత లేదని తేలడంతో వీటిని జాబితా నుంచి తొలగించనున్నారు. అలాగే మేడ్చల్ జిల్లాలో 77,984 ఎకరాల భూములు ఉండగా 14,300లకు రైతుభరోసా కట్ కానుంది. వికారాబాద్ జిల్లాలో 61,6972 ఎకరాలు ఉండగా ఇందులో 7500 ఎకరాలు వ్యవసాయ యోగ్యత లేదని తేల్చారు. క్షేత్రస్థాయిలో సర్వే ఇంకా కొనసాగుతున్నందున అనర్హత భూముల జాబితా మరికొంత పెరిగే అవకాశం ఉంది.



ఇవే ఉదాహరణలు

రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ మండలం ఎన్కేపల్లిలోని సర్వేనంబరు 80లో ఆరుగురికి 17.12 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇందులో రెండు క్రికెట్ గ్రౌండ్లు ఉన్నాయి. మిగతా కొంత భూమిలో మామిడి తోటలు, సాగు భూమి ఉంది. ఈ క్రికెట్ గ్రౌండ్ ఉన్న భూమికి కొన్నేళ్లుగా రైతుబంధు ఇస్తున్నారు. అలాగే ఎన్కేపల్లి సర్వేనంబరు 184లో 15 మందికి 12.32 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇందులోని కొంత భూమిలో కోళ్ల ఫారాలు, డెయిరీ ఉన్నాయి. అలాగే సురంగల్ సర్వేనంబరు 351లో 16 మంది పట్టాదారులకు 17.12 ఎకరాలు ఉండగా క్షేత్రస్థాయి విచారణలో కోళ్లఫారాలు ఉన్నట్లు తేలింది. సర్వేనంబరు 297లో 7.14 ఎకరాల పట్టా భూమి ఉండగా ఇందులో కొంత భూమి వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారులు విచారణలో తేలింది.


సీపీఎం మహాసభల పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

సీపీఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

కొడంగల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే మహాసభల పోస్టర్‌ను గురువారం కొడంగల్‌లో విడుదల చేశారు. ఉద్యమాల పోరాట సారథి, కష్టజీవుల గొంతుక సీపీఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. మహాసభలకు కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజు, మల్లయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తారా.. కరెంట్ తీగలు పట్టుకోమంటారా?

- డీడీలు కట్టి 7 నెలలైనా రైతుకు అందని ట్రాన్స్‌ఫార్మర్
- అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణ


డీడీలను చూపిస్తున్న రైతు వజీర్

చౌదరిగూడ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తారా.. కరెంటు తీగలు పట్టుకోమంటారా అని ఓ రైతు తన గోడు వెళ్లబోసుకున్నాడు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం ఓ రైతు డీడీలు చెల్లించి దాదాపుగా ఏడు నెలలు కావస్తున్నా.. అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ సమకూర్చడం లేదని, కరెంటు ఆఫీస్ చుట్టు కాళ్లరిగేలా తిరిగినా అధికారులు కనికరించడం లేదని వాపోయాడు. కాగా, మా దగ్గర ఏమైనా ట్రాన్స్‌ఫార్మర్ తయారు చేసే మిషన్ ఉందా? స్టాక్ వచ్చినప్పుడు ఇస్తాం అంటూ రైతుపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు బాధిత రైతుల మీడియాకు వివరించాడు. వివరాల్లోకి వెళితే.. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన మహ్మద్ వజీర్ తన వ్యవసాయ పొలంలో పశువుల నీటికోసం బోరు వేయించాడు. కరెంట్ సౌకర్యం లేకపోవడంతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కరెంట్ ఆఫీసుకు వెళ్లితే.. మూడు డీడీలు చెల్లించాలని అధికారులు చెప్పడంతో గతేడాది జూన్‌లో తీశాడు. అయితే, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వజీర్ వాపోయాడు. డీడీలు పట్టుకొని కరెంట్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నానని.. స్తంభాలను నేనే ట్రాక్టర్‌లో తీసుకెళ్లి పొలంలో పాతినట్లు చెప్పాడు. అధికారులు మాత్రం ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడం లేదని.. ఎమ్మెల్యే సారైనా స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

తగ్గని చలి!



(ఐదో పేజీ తరువాయి)

పగుళ్ల రావడంతో పాటు అలర్జీ, చర్మం ఎర్రబడటం, దురద వంటి శీతాకాలపు చర్మవ్యాధులు, అస్తమా వ్యాధిగ్రస్తులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో సతమతమయ్యే అవకాశం ఉంది. చలి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సూచనలు చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, చిన్నారులు, వృద్ధులు చలిగాలుల నుంచి రక్షణ పొందడంతో పాటు గాలి నేరుగా తగలకుండా చూసుకోవాలి. చలిగాలి వీస్తున్నప్పుడు ఇంటి తలుపులు, కిటీకీలు మూసి ఉంచాలి. శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా ఉండేలా పొడి దుస్తులు, ఊలు, స్వెటర్లు ధరించాలి.

జాగ్రత్తలు తప్పనిసరి

చలి తీవ్రత కారణంగా అన్ని వయసుల వారితో పాటు పిల్లల్లో జలుబు, దగ్గు, జ్వరం తదితర సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. శ్వాసతీసుకోవడంతో ఇబ్బంది ఎదురైతే వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి. నెలలోపు చిన్నారులకు స్నానం చేయించొద్దు. పిల్లలను వేడిగా ఉండే గదుల్లో ఉంచాలి. కాటన్ దుస్తులు తొడిగి, చలి తీవ్రతను బట్టి దుప్పట్లు కప్పాలి. పిల్లలను బైక్‌లపై ముందు కూర్చొబెట్టుకోవద్దు. ఫ్యాన్ కింద నేరుగా పడుకోవద్దు. ప్రస్తుతం చలి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు అత్యంత జాగ్రత్తగా ఉండటం తప్పనిసరని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా 60 ఏళ్ల పైబడిన వారిలో రక్తనాళాలు కుచించుకుపోవడంతో పాటు రక్తం గడ్డకట్టే సమస్యలు అధికంగా ఉంటాయంటున్నారు. వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వంట చేసుకుని తినడం మేలని సూచిస్తున్నారు.

ఏడాదిలో 25 కోట్లు దుబారా!


తాండూరు బల్దియా

తాండూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపల్ పాలకవర్గం గడువు 26వ తేదీ(ఆదివారం)తో ముగియనుంది. సోమవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లనుంది. ఐదేళ్లలో రూ.కోట్లలో నిధులు ఖర్చు చేసినా అభివృద్ధి మాత్రం అంతంతమాత్రమే. అవినితి, అక్రమాలతో పాలన సాగడంతోపాటు తాండూరు మున్సిపాలిటీ వివాదాల్లోకి ఎక్కడంతో రాష్ట్ర స్థాయి దృష్టి పడింది. కోర్టు, లోకయుక్త కేసులతో అధికారులు సతమతమయ్యారు. చెరి రెండున్నరేళ్ల పాలన ఒప్పందం మేరకు చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీపాలను అప్పట్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒప్పందం కుదిర్చింది. పదవి కాలం తర్వాత చైర్‌పర్సన్ స్వప్న తప్పుకునేందుకు అంగీకరించకపోవడంతో ఇద్దరి మధ్య వివాదాలు జరిగాయి.

వివాదాల్లో చైర్‌పర్సన్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నకు దొంగ ఓటు వ్యవహారం మెడకు చుట్టుకొంది. అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని చైర్‌పర్సన్ మీడియాకి ఎక్కి సంచలనం అయ్యారు. తర్వాత బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. చైర్‌పర్సన్ స్వప్నపై విపక్ష కౌన్సిలర్లు అవినీతి అక్రమాలపై లోకయుక్తలో, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న ఆర్డీఓపై, కలెక్టర్, మున్సిపల్ ముఖ్య కార్యదర్శిపై హైకోర్టులో రిట్‌వేసి చైర్‌పర్సన్ సంచలనం అయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవిశ్వాసం నుంచి తప్పించుకునేందుకు ఆమె హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు, నాన్‌వెజ్ వ్యర్థాల టెండర్ ప్రక్రియ, శానిటేషన్ నిర్వహణ, జేసీబీ మాయం, అడ్డగోలుగా ఫర్నిచర్ కొనుగోలు, ఏడాదిలోనే కార్మికులకు సైతం వేతనాలు చెల్లించే పరిస్థితి లేకుండా ఒకేసారి రూ.25 కోట్లు దుబారా వ్యయం చేయడం వివాదాలకు తావిచ్చింది. వంద ఫీట్ల జాతీయ జెండాను బల్దియా ఎదుట ఏర్పాటు చేయడం, నూతన మున్సిపల్ భవనం ప్రారంభం కౌన్సిల్ ఐదేళ్ల పాలనలో ప్రత్యేకం.


గీతాలక్ష్మీపట్నాయక్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

వికారాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా డాక్టర్ పీవీ గీతాలక్ష్మీ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను వైస్ ప్రిన్సిపాల్ రాధిక, అధ్యాపకులు చిన్న సోమన్న, డాక్టర్ వీందర్ మల్లయ్య డాక్టర్ కరీముల్లా సుజాత శ్వేత, ప్రభు, కిషన్ రావు, కృష్ణయ్య, మహేశ్వరి, హేమలత, సిబ్బంది శివకుమార్ యాదయ్య, సాయి, కుమారి, శంకరయ్య, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.


మహేశ్‌కు అవార్డు అందిస్తున్న ఓయూ వీసీ కుమార్

దోనాదుల మహేశ్‌కు వివేకానంద యూత్-2025 అవార్డు

కడ్తాల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు లయన్స్‌క్లబ్ కార్యదర్శి, బీజేపీ కడ్తాల మండలాధ్యక్షుడు దోనాదుల మహేశ్‌ను ప్రతిష్టాత్మకమైన వివేకానంద యూత్-2025 జాతీయ అవార్డు వరించింది. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రతీఏటా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేస్తారు. ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, అన్నదాన కార్యక్రమాలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టిన మహేశ్‌ను అవార్డు ఎంపిక చేశారు. వివేకానందుడి 162వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్ మొలుగురం ముఖ్య అతిథిగా హాజరై మహేశ్‌కు అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించి అభినందించారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పీఎస్ నారాయణ, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజ్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షమ పథకాలు అర్హులకు చేరేలా కృషి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి కోరారు. ప్రతాప్‌సింగారానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులకు చేరేవిధంగా కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని, అందరి సమస్యలు తొలుగుతాయని పేర్కొన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందుతాయని చెప్పారు. ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బద్దం కుమార్, అబేద బేగం, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, నాయకులు నత్తి కృష్ణ, విజయ్‌కుమార్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాంపల్లి కార్యవర్గం ఎన్నిక

కీసర రూరల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : ఎంఆర్‌పీఎస్ నాగారం మున్సిపాలిటీ రాంపల్లి అధ్యక్షుడిగా బందెల పరమేశ్ నియమితులయ్యారు. గురువారం రాంపల్లిలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వంగ ప్రవీణ్‌మాదిగ వారికి నియామకపత్రం అందజేసారు. ఉపాధ్యక్షుడిగా మీసాల భాస్కర్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మంచాల నర్సింగరావు మాదిగ, కార్యదర్శిగా పొడవళ్ల రవి మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మంచాల మహేందర్‌మాదిగ, మీసాల మల్లేష్‌మాదిగ, మంచాల రాహుల్‌కృష్ణమాదిగ, పొడవళ్ల భిక్షపతి, పొడవళ్ల ఈశ్వర్, చెట్లపల్లి విజయ్‌కుమార్, కొమ్ము ఎల్లం, బందెల వెంకటేష్, నల్లోల్ల బాబు, ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్‌మాదిగ, మధుమాదిగ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'గుర్రం పీర్' జాతర

- నాలుగు రోజుల పాటు ఉత్సవాలు
- గుర్రంపల్లిలో ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు


గుర్రంపల్లిలో కొనసాగుతున్న ఏర్పాట్లు


స్వయంభువుగా వెలసిన రాతి గుర్రం

చౌదరిగూడ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గుర్రంపల్లిలోని గుర్రం పీర్ జాతరకు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ స్వయంభువుగా వెలిసిన గుర్రం ఆకారంలోని రాతి విగ్రహన్ని దర్శించుకుంటే చిన్న పిల్లలకు గ్రహ దోషం, మానసిక, శారీరక రుగ్మతలు, భూతప్రేత సంబంధమైన అనేక రోగాలు నయమవుతాయని నమ్మకం. జిల్లేడ్ చౌదరిగూడ మండల గుర్రంపల్లిలోని గుర్రం పీర్ జాతర సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పసి పిల్లను ఐదు వారాల పాటు గుర్రం విగ్రహం చుట్టు ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకుంటే అంతా మంచి జరిగి ఆరోగ్యంగా ఉంటారని ప్రతీతి. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, వికారాబాద్ వంటి సదూర ప్రాంతాల నుంచి భక్తులు గుర్రం పీర్ దర్శనానికి వస్తుంటారు. గుర్రంపల్లిలో గ్రామ ప్రజలు, ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగే జాతరలో భాగంగా మొదటి రోజు శుక్రవారం 24న విగ్రహానికి గంధం అలంకరణ, 25న దీపధూప నైవేద్యం సమర్పణ, 26న కందూరు, 27న భజన కార్యక్రమాలతో ఉర్సు ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లేడ్ చౌదరిగూడ ఎస్సై విజయ్ తెలిపారు. సదూర ప్రాంతాల నుంచి గుర్రంపల్లి జాతరకు వచ్చే ప్రయాణికులకు షాద్‌నగర్ నుంచి పరిగి వెళ్లే బస్సులు లాల్‌పహాడ్ వరకు గాలిగూడ, పీర్జాపూర్ వెళ్లే బస్సులు, లాల్‌పహాడ్ నుంచి ఆటోల ద్వారా గుర్రంపల్లి జాతరకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుంది.

పార్టీలకతీతంగా పథకాలు అందిస్తాం

- ప్రజాప్రతినిధులు, అధికారులు
- కొనసాగుతున్న గ్రామ, వార్డు సభలు

కేశంపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పులపాలయ్యిందని, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా పాలనలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పోమాల్‌పల్లిలో గురువారం నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మండలంలో కొత్త రేషన్ కార్డులకు 618, ఇందిరమ్మ ఇండ్లకు 18, రైతు భరోసాకు 2, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 3 దరఖాస్తులు వచ్చారని తహసీల్దార్ ఆజంఅలీ తెలిపారు.

నందిగామ : బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, పేదోడికి ఇల్లు లేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. చేగూర్, అంతిరెడ్డిగూడ గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఆర్డీవో సరిత, ఏడీ రాజారత్నం, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి నాయకులు పాల్గొన్నారు.

కొత్తూర్ : వార్డుసభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కారించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. 8,9, 10,11 వార్డుల్లో సభలు నిర్వహించారు.



ఆమనగల్లు: విఠాయిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నారాయణ రెడ్డి

పలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి లీనా, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్లు తదితరులున్నారు.

చౌదరిగూడ : ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లేడ్ చౌదరిగూడ ఏవో రాజేందర్‌రెడ్డి అన్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. తహసీల్దార్లు రమేష్‌కుమార్, జగదీశ్వర్, ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీఅనురాధ, నాయకులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు దండిగా వచ్చాయి. గ్రామాల్లోనే కాకుండా షాద్‌నగర్ మున్సిపాలిటీలో కూడా భారీగా దరఖాస్తులు వచ్చాయి. ముఖ్యంగా రేషన్ కార్డులు కావాలంటూ అత్యధికంగా దరఖాస్తు చేసుకున్నారు. ఆ తరువాత ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. ఆరోగ్య బీమా కోసం తెల్ల రేషన్ కార్డును అడుగుతుండడంతో నెలకు రూ.లక్షల్లో ఆదాయం ఉన్నవారు సైతం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ, రిటైర్డు ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లింపు దారులు, గ్రామాల్లో రూ.లక్షా50వేలు, మున్సిపాలిటీలో రూ.2లక్షల ఆదాయం ఉన్నవారు రేషన్‌కార్డుకు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవద్దన్న నిబంధనలను పట్టించుకోకుండా దరఖాస్తు చేశారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో వార్డుల్లో శిబిరాలు ఏర్పాటుచేసి, దరఖాస్తులు స్వీకరించారు.

షాబాద్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్, రుద్రారం, చందన్‌వెళ్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. షాబాద్ సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో అపర్ణ, తదితరులున్నారు.

శంకర్‌పల్లి : రేషన్‌కార్డుల అందజేత నిరంతర ప్రక్రియ అని శంకర్‌పల్లి మండల ప్రత్యేకాధికారి సురేష్‌బాబు తెలిపారు. మోకిలలో గ్రామసభ జరిగింది. ఎంపీడీవో వెంకయ్యగౌడ్, కార్యదర్శి ఎల్లయ్య, ఏఈవో రామకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గోపాల్, మాజీ సర్పంచ్‌లు సుమిత్ర, నర్సింలున్నారు.

ఆమనగల్లు : కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలంతా తన కుటుంబ సభ్యులని వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించి ఏ ఇబ్బందులు రాకుండ చూస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. విఠాయిపల్లి సభలో ఆయన పాల్గొన్నారు. కమిషనర్ వసంత, ఏఎంసీ చైర్‌పర్సన్ గీతనర్సింహ, చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ సుజాతరాములు ఏడీఏ ఆదిలక్ష్మి, తహసీల్దార్ లలిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నందిగామ : చేగూర్ గ్రామసభలో వృద్ధురాలి సమస్యలు వింటున్న ఎమ్మెల్యే శంకర్

కడ్తాల్ : ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ అన్నారు. మక్తమాదారం సభలో పాల్గొని ప్రసంగించారు. సులోచన సాయిలు, మంజుల చంద్రమౌళి, నర్సింహ గౌడ్, యాదగిరి, తదితరులున్నారు. మైసిగండి సభలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పాల్గొన్నారు. ముద్విన్, పల్లె చెలుక తండా, ఎక్వాయిపల్లి, పెద్ద వేములోని బావితండా, వాసుదేవ్‌పూర్,గోవిందాయిపల్లి, గాన్గుమర్ల తండాలో స భలు నిర్వహించారు. ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ ముంతాజ్, ఏవో శ్రీలత, స్పెషలాఫీసర్ రామేశ్వరిదేవి, మార్కెట్ వైస్ చైర్మన్ బాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : పెద్దూర్‌తండా, లింగరావుపల్లి, పడకల్, దేవునిపడకల్, మెదక్‌పల్లి, అంతారం, గడ్డమీది తండా, గౌరిపల్లి, పడమటితండా, పాతకోటతండా, కోరింత కుంటతండాలలో సభలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున, ఏవో రేణుక, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల : మండల కేంద్రంలో ఎంపీడీవో పద్మావతి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. కొండల్‌రెడ్డి, యాదయ్యగౌడ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం : సంక్షేమ పథకాలన్నింటినీ అర్హులందరికీ అందేలా అధికారులు పనిచేయాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి అన్నారు. తుమ్మలూరు సభకు హాజరయ్యారు. ఎంపీడీవో శైలజారెడ్డి, మాజీ సర్పంచ్ సురేఖ కరుణాకర్‌రెడ్డి తదితరులున్నారు. కాగా, అనర్హులకే పథకాలు అందుతున్నాయని తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ రవినాయక్ అన్నారు. తుక్కుగూడ 10 వార్డులో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకే అందుతున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రాజకీయాలకు తావులేకుండా పథకాలను అందించామన్నారు.

కందుకూరు : సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని డీపీవో సురేష్ మోహన్ కోరారు. సరస్వతిగూడ సభలో పాల్గొన్నారు. ఎండీవో సరిత, తహసీల్దార్ కె.గోపాల్ మాట్లాడారు.

కందుకూరు సభలో రసాభాస

కాగా, కందుకూరు గ్రామంలో ఎంపీడీవో సరిత ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు తమ గ్రామంలో రైతు బంధు, పూర్తిస్థాయిలో రుణమాఫీ, కాలేదని, 15 ఏళ్లుగా గ్రామంలో కొందరు జాతీయ ఉపాధి హామీ పనులు చేశారని, అనారోగ్యంతో 2024లో పనులు చేయలేదని తెలిపారు. అయితే, వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అనర్హులుగా చెప్పడం ఏమిటని అధికారుల కు విన్నపించుకుంటున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడంతో రసాభాసగా మారింది. పోలీసులు వా రిని శాంతింపజేశారు.



షాబాద్ : గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో అధికారులు చేపట్టిన ప్రజా పాలన సభ పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగింది. ఎలిమినేడులో ప్రత్యేకాధికారి డీటీ శ్రీనివాస్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎలిమినేడులో ఏరోస్పేస్ పార్కు కోసం భూ ములు కోల్పోయిన పలువురు అక్కడకు చేరుకొని రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. అధికారులతో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న పిట్టల బుగ్గరాములు, జోగు బుగ్గరాములు, నారాయణరెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. అధికారులు జోక్యం చేసుకొని గ్రామ సభలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కారులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి సభ జరుగుతుందని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ప్రభు త్వ పథకాల జాబితాను డిటీ శ్రీనివాస్ చది వి గ్రామస్తులకు వినిపించారు. కాగా, జాబితపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే సరిగా చేయలేదని, భూమి, ప్రభుత్వం ఉద్యోగం, ఇళ్లు ఉన్నావారిని ఎంపిక చేయడం ఏంటని పలువురు ప్రశ్నించారు. ఏసీపీ రాజు, కార్యదర్శి రవీందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 5,6,11,12,17,18,23,24 వార్డుల్లో సభలు నిర్వహించారు. కమిషనర్ రవీందర్ సాగర్‌తోపాటు వార్డు అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఇళ్లు, రేషన్‌కార్డులు ఎందుకివ్వరు?

యాచారం : ఇందిరమ్మ ఇండ్లు రేషన్‌కార్డులు, రైతు భరోసా మాకెందుకు ఇవ్వరని నల్లవెల్లి, తమ్మలోనిగూడ గ్రామాల జనం అధికారులతో వాదనకు దిగారు. మాకు ప్రభుత్వ పథకాలు ఇచ్చేవరకు సభ జరపవద్దని భీష్మించారు. తక్కళ్లపల్లి, తమ్మలోనిగూడ, కొత్తపల్లి, మాల్, నల్లవెల్లి గ్రామాలలో సభలు నిర్వహించారు. ప్రజలు పథకాలను మాకెందుకు మంజూరు కాలేదని అధికారులతో వాదనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. సీఐ నర్సింహరావు నల్లవెల్లి, తమ్మలోనిగూడ గ్రామాలకు చేరుకొని జనాలను సముదాయించారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



షాద్‌నగర్ అర్బన్ : బోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్ అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): భారత స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులను ఎదురిస్తూ, యువతలో పోరాటస్ఫూర్తిని రేకెత్తించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులర్పించారు. నే తాజీ జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని కాలే జీ రోడ్డులోని నేతాజీ విగ్రహానికి గురువారం పూల మాలలు వేసి ని వాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు విశ్వం, ప్రకాష్‌గౌడ్, చెన్నయ్య, సర్వర్‌పాష, అగ్గనూరి బస్వం, వన్నాడ వెంకటేష్ గౌడ్, అగ్గనూరి నందు, శ్రీధర్‌రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : చంద్రబోస్ జయంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మిట్టపల్లి అంజయ్య, అజీం, మోహన్‌రెడ్డి, రవీందర్ యాదవ్, ఆంజనేయులు, మల్లేశ్, తదితరులున్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వ హించిన జయంతిలో బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ పద్మ అనిల్, రమేశ్, శ్రీహరి, మధు, కుమార్, మణికంఠ, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో బోస్ జయంతి నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ హాజరయ్యారు. మాధవులు, కుమార్‌గౌడ్, వెంకటేశ్, కుమార్, తిరుమలేశ్, శ్రీను, మహేశ్, విజయ్‌నాయక్ తదితరులున్నారు.

షాబాద్ : ఈ ప్రపంచంలో జయంతి తప్పా వర్ధంతి లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని శ్రీచైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్ అన్నారు. నాగర్‌గూడలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో బోస్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు శ్రీరాములు, విద్యార్థులున్నారు.



తలకొండపల్లి : నివాళులర్పిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, అంజయ్య, మోహన్‌రెడ్డి

రాజ్యాధికారంతోనే బీసీల అభివృద్ధి



నియామకపత్రం అందించి సభ్యులను సన్మానిస్తున్న కృష్ణ

షాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారం లభించినప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యమౌతుందని బీసీసేన జాతీయ అధ్యక్షుడు కృష్ణ అన్నారు. గురువారం అప్పారెడ్డిగూడ కమిటీని ఎన్నుకున్నారు. అ ధ్యక్షుడిగా పత్తి శేఖర్, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు, ప్రధాన కార్యదర్శి గా శ్రీనివాస్, కార్యదర్శిగా సాయిరాంగౌడ్, కోశాధికారిగా చంద్రశేఖర్, సలహాదారులుగా శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం, శివ, రమేష్, వెంకటేష్, శ్రీశైలం, యాదయ్య, లింగం, మల్లేష్, మహేందర్, శ్రీకాంత్, శశికుమార్‌ను ఎన్నుకున్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

చేవెళ్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, డైరెక్టర్ శ్రీకాంత్ ముదిరాజ్ తెలిపారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసానికి, శరీర ధారుడ్యానికి దోహదం చేస్తాయన్నారు. డైరెక్టర్లు మనోహర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, అధ్యాపకులున్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

కడ్తాల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్‌లు మనోధైర్యం కల్పించారు. నిరుపేదలు, బాధిత కుటుంబాలను ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. కడ్తాల మండల కేంద్రంలో గురువారం దశరథ్‌నాయక్, ఆనంద్‌లు పర్యటించారు. పలు వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. కడ్తాల మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన శాంతమ్మ, కుమ్మరి లక్ష్మయ్యల మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన సిద్దిగారి శివ సంతాప కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్ నాయక్ రూ.15వేల ఆర్థికసాయం అందించారు. సిద్దిగారి శివ కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.30వేల ఆర్థికసాయం అందించారు. పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, నాయకులు నర్సింహ, బాలకృష్ణ, లాయక్‌అలీ, పాండు, గణేశ్, అంజి, జితేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రమేశ్, పవన్, కృష్ణ, యాదయ్య, శ్రీశైలం, ఇమ్రాన్, రాజు, శ్రీను, తదితరులు ఉన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న దశరథ్ నాయక్, ఆనంద్

కొమురయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

షాబాద్, జనవరి 23(ఆంధ్రజ్యోతి) : కొమురయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని లక్ష్మారావుగూడ కురుమ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మందుముల కొమురయ్య కుటుంబ సభ్యులకు గురువారం రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లిఖార్జున కురుమ సంఘం తరపున కురుమలకు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. సంఘం కోశాధికారి కుమార్, సభ్యులు శ్రీశైలం, మహేందర్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

యువకుల ఉదారత.. 'అంగన్‌వాడీ'కి రంగులు అందజేత

కేశంపేట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): యువకులు ఉదారత చాటుకున్నారు. అంగన్ వాడీ కేంద్రానికి రంగులు ఇప్పించారు. నిర్దవెల్లికి చెందిన ఖాజాపాషా, దిద్దెల ముత్యాలు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం గోడలకు సున్నంలేక, గదిలోపల రంగుల్లేక వెలవెలబోతుండడం గమనించారు. గురువారం రంగులు, తెల్ల సున్నం సమకూర్చి టీచర్ ప్రేమలతకు అందించారు. భాస్కర్‌గౌడ్, విజయ్‌కుమార్, తదితరులున్నారు.

మండలం ఏర్పాటుకు పోరాటం ఉధృతం



దీక్షలో జేఏసీ నాయకులు, తదితరులు

తలకొండపల్లి, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటుకు తండాల గిరిజనులు కదం తొక్కారు. తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో జేఏసీ నాయకులతో కలిసి గిరిజన నేతలు, మహిళలు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం ఏర్పాటు కోసం చేపట్టిన రిలే నిరహార దీక్ష 84 వ రోజుకు చేరుకుంది. దీక్షల్లో వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. మండల కేంద్రం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే 11మండలాల జాబితాలో గట్టిప్పలపల్లిని చేర్చాలని కోరారు. లేనియెడల రిలే దీక్షలను ఆమరణ నిరహార దీక్షగా మారుస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్‌చంద్ర, ఆంజనేయులు, కార్యదర్శి అనిల్, చంద్రశేఖర్, నాయకులు మహేశ్, రాజశేఖర్, శ్రీను, శేఖర్, రామకృష్ణ, మాణిక్య రెడ్డి, కృష్ణాజీ, చిన్నయ్య, రాము, సుజాత, రుక్కి, రాజీ, జంగయ్య, లక్ష్మణ్ నాయక్, శేష, తదితరులు పాల్గొన్నారు.

25న విద్యుత్ వినియోగదారుల సదస్సు

- విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ

ఆమనగల్లు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): డివిజన్ విద్యుత్ వినియోగదారుల సదస్సు ఈనెల 25న కందుకూరు విద్యుత్ ఉప కేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సదస్సు కొనసాగుతుందని ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గులకు చెందిన వినియోగదారులు విద్యుత్ సరఫరాలో తరచూ నెలకొనే అంతరాయం, విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు, విద్యుత్ మీటర్ సమస్యలు, కొత్త సర్వీస్ ఇచ్చుటకు నిరాకరణ, జాప్యం, పేరు బదిలీ, క్యాటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏ ఇతర సమస్యలు ఉన్నా విద్యుత్ చట్టం విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశాలకు లోబడి తగిన విచారణ జరిపిన తర్వాత పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



మైక్‌సెట్ అందిస్తున్న లక్ష్మీనర్సింహరెడ్డి

కడ్తాల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని పట్టుదలతో లక్ష్యసాధనకు ముందుకు సాగాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి అన్నారు. కడ్తాల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు లక్ష్మీనర్సింహరెడ్డి పరేడ్ బ్యాండ్, మైక్‌సెట్‌ను సమకూర్చారు. గురువారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో వసతి గృహ అధికారులు రాములు, ఉపాధ్యాయులు బీమ్లా నాయక్, యాదయ్య, దేవానంద్, పి.మంజుల, ఆర్. మంజుల, అమృత, సాయిలు, నాయకులు రామచంద్రయ్య, మూడ అశోక్, చంద్రశేఖర్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ పాగాకు వీరప్ప మృతి



ఇబ్రహీంపట్నం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నేత, ఇబ్రహీంపట్నం మాజీ సర్పంచ్ పొగాకు వీరప్ప (72) అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన 1983, 1998లో రెండు పర్యాయాలు ఇబ్రహీంపట్నం సర్పంచుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఈమేరకు ఆయన మృతిపట్ల పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

క్రైం కార్నర్

బాలుడి అదృశ్యం.. కేసు నమోదు



భానుప్రసాద్

యాచారం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేడిపల్లికి చెందిన గొరిగె భానుప్రసాద్ బొంగులూర్‌లోని నారాయణ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. గురువారం ఉదయం తండ్రి భిక్షపతి బయటకు వెళుతూ ఇంటి వద్దే ఉండి చదువుకోమని చెప్పాడు. అనంతరం ఇంటికి వచ్చిన ఆయనకు భానుప్రసాద్ కనిపించలేదు. బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీయగా జాడ తెలియరాలేదు. బైక్‌పై ఇంటి నుంచి వెళ్లిపోయాడని భిక్షపతి తెలిపాడు. గురువారం రాత్రి హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తేజంరెడ్డి తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ.. వ్యక్తి దుర్మరణం

యాచారం, జనవరి 23(ఆంధ్రజ్యోతి): రెండు బైక్‌లు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధి చింతపట్ల గేటు వద్ద గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. చింతపట్లకు చెందిన లక్కుమల్ల జంగయ్య(52) తక్కళ్లపల్లి గేటు వద్ద ఉన్న శ్రావణి పవర్ ప్లాంట్‌లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్నం విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. చింతపట్ల గేటు వద్ద గ్రామంలోకి వెళ్లడానికి బైక్ మలుపుతుండగా వెనకాల నుంచి బైక్‌పై వస్తున్న వెంకటరెడ్డి జంగయ్యను ఢీ కొట్టాడు. దాంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదానికి కారకుడైన వెంకట్‌రెడ్డి పోలీసులకు లొంగిపోయాడు. మృతుడికి భార్య యాదమ్మతో పాటు ఓ పాప ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహారావు తెలిపారు.

మహిళ ఆస్తి కాజేసేందుకు యత్నం

నిందితుల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

కొత్తూర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మహిళకు మాయమాటలు చెప్పి బలవంతంగా ఇంటి నుంచి తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేసి ఆస్తి కాజేసేందుకు యత్నించిన వ్యక్తితో పాటు అతడి డ్రైవర్‌ను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. కొత్తూర్ మున్సిపాలిటీలోని తిమ్మాపూర్‌నకు చెందిన ఎడ్ల శ్రీకాంత్‌తో మండల పరిధి మల్లాపూర్ గ్రామానికి చెందిన రాధికకు వివాహమైంది. వారికి కుమారుడు ఉన్నాడు. శ్రీకాంత్ గతేడాది అనారోగ్యంతో మృతిచెందాడు. రాధిక ఈనెల 20న ఇంటి నుంచి బయటకి వెళ్లి తిరిగి రాలేదని, శ్రీకాంత్ తల్లి ఎడ్ల హంసమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి పోలీసులు రాధిక కోసం గాలింపు చేపట్టారు. ఈనెల 22న రాధిక కొత్తూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు అదృశ్యమైన వివరాలు వెల్లడించడంతో పోలీసులు ఖంగు తిన్నారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ తన భర్త శ్రీకాంత్ గతంలో రియల్‌ఎస్టేట్ భాగస్వాములు కాగా, మహేందర్ తనకు తరచూ ఫోన్‌చేసి రియల్‌ఎస్టేట్‌లో పెట్టిన పెట్టుబడుల వివరాలు చెబుతానని తనను నమ్మ బలికినట్లు పోలీసులకు వివరించింది. అయితే, తనను మహేందర్ బలవంతంగా ఈనెల 20న తిరుపతికి తీసుకెళ్లాడని, దారిలో మహేందర్‌తో పాటు అతడి డ్రైవర్ శేఖర్ తనను చాకుతో బెదిరించి దాడిచేసి చేతికి ఉన్న ఉంగారంతో పాటు, కొంత నగదు తీసుకొని ఖాళీ బాండ్‌పేపర్లపై సంతకాలు చేయాలని బలవంతం చేశారని చెప్పింది. వివాహ సమయంలో తన తల్లి గ్రామంలో ఇచ్చిన ఎకరం భూమిని కాజేయాలనే ఉద్దేశంతో బాండ్ పేపర్ల మీద సంతకం చేయాలని బలవంతం చేశారని తెలిపింది. కాగా, చివరకు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు తీసుకవచ్చారని తెలిపింది. అక్కడి నుంచి తప్పించుకొని పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సంఘటన వివరాలు వెల్లడించింది. ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో గాలింపులు జరిపి మహేందర్‌తో పాటు శేఖర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, నేరం అంగీకరించారు. వారి నుంచి చాకుతో పాటు, కారు, 2సెల్‌ఫోన్లు, ఉంగరం, కొంత నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు కృషి చేసిన ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుళ్లు మహిపాల్, రవికుమార్, హోంగార్డు నరేష్‌లను ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు అభినందించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి



సీఐకి వినతిపత్రం ఇస్తున్న ప్రశాంత్‌కుమార్, జగదీష్

కందుకూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): కందుకూరు, యాచారం రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయ ని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజ న కాంగ్రెస్ నాయకులు బొమ్మకూరి ప్రశాంత్‌కుమార్, ఎగ్గిడి జగదీష్‌లు కోరారు. గురువారం స్థానిక సీఐ సీతారామ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కందుకూరు గ్రామం నుంచి ఫార్మసిటీ రోడ్డు వరకు అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

మంచి పనులకు చిరస్థాయి కీర్తి



లక్ష్మయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కడ్తాల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మనుషులు జీవిత కాలంలో చేసిన మంచి పనులు మరణానంతరం కీర్తించబడుతాయని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్‌లు అన్నారు. కడ్తాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లేశ్ గౌడ్ తండ్రి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మాలే లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. కడ్తాల మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో గురువారం లక్ష్మయ్య గౌడ్ సంతాప కార్యక్రమం నిర్వహించారు. వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మయ్య సేవలను కొనియాడారు. ఆయన కుమారులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మయ్య, నాయకులు శంకర్, యాదయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం వెలకట్టలేనిది

కందుకూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): దాతల సహకారం వెలకట్టలేనిదని, పేదపిల్లలు అధికంగా చదివేది ప్రభుత్వ పాఠశాలలోనేనని, వారికి ప్రభుత్వ కల్పిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు దాతలు సహాయం అందించాలని లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కందుకూరు లయన్స్‌క్లబ్ కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లుగుప్త, ఆయన సోదరుడు కుంచకూరి సత్యనారాయణగుప్తల తండ్రి జనార్ధన్‌గుప్త జ్ఞాపకార్థం గురువారం మండలంలోని నేదునూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు క్రీడాసామగ్రిని మహేంద్రకుమార్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. బీజేపీ నాయకుడు రమేష్, శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడాసామగ్రి అందిస్తున్న డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి